మేళ్లచెర్వు శివాలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

మేళ్లచెర్వు శివాలయానికి రూ.4.14లక్షల ఆదాయం

మేళ్లచెర్వు, డిసెంబర్ 4 : పట్టణంలోని ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శుంభులింగేశ్వర స్వామి ఆలయంలోని హుండీ, పూజ టికెట్ల ద్వారా రూ. 4.14 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జల కొండారెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిశీలకుడు ఏడుకొండలు పర్యవేక్షణలో హుండీని లెక్కించగా కార్తిక మాసం సందర్భంగా వివిధ పూజా టికెట్ల ద్వారా రూ.2,05,402, హుండీ ద్వారా రూ. 2,08,705 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ. 4,14,104 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, సభ్యులు కమతం శ్రీనివాస్‌రావు, శాగంరెడ్డి గోవిందర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, డిసెంబర్ 4 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మాట్లాడుతున్న ఎంఈఓ కె.వెంకటాచారి

మఠంపల్లి, డిసెంబర్ 4 : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐఈఆర్‌సీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.వెంకటాచారి, కాంప్లెక్స్ హెచ్ఎం షేక్ మౌలానా, హెచ్ఎం కె.కిరీటం, బి.రాధమ్మ, నుస్రత్ జహాన్, ఐఆర్పీ ఎం.రంగారావు, ఎస్.నాగలక్ష్మి, జ్యోత్స్న, నీరజ తదితరులున్నారు.

ప్రజాపాలన ఉత్సవాలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్

పాలకవీడు, డిసెంబర్ 4 : ప్రజా పాలన ఉత్సవాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అలివి కాని హామీలిచ్చి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడని, ప్రజాగ్రహానికి గురికాక ముందే హామీలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో నరసింహ, సైదయ్య, పురుషోత్తంరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

బొల్లంపల్లి వీఓఏ సస్పెన్షన్

అర్వపల్లి, డిసెంబర్ 4 : మండల పరిధిలోని బొల్లంపల్లి వరి కొనుగోలు కేంద్రం సెంటర్ ఇన్‌చార్జి పద్మను కలెక్టర్ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు డీఆర్‌డీఏ పీడీ అప్పారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బయట ధాన్యం కొనుగోలు చేసి ట్యాబ్‌లో ఎంట్రీ చేయడం, ట్రక్ షీట్స్ సక్రమంగా నిర్వహించకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించినందున తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేరేడుచర్ల : బీసీ గురుకుల పాఠశాలలో ఆహారాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

ప్రభుత్వం ఏం సాధించిందని విజయోత్సవ సభలు

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిగ వెంకటేశ్

నేరేడుచర్ల, డిసెంబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో ఏ సాధించిందని విజయోత్సవ సభలు నిర్వహిస్తుందో చెప్పాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి సిగ వెంకటేశ్ గౌడ్ అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకుల హాస్టళ్లలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ విద్య, నాణ్యమైన భోజనం అందేదన్నారు. నేడు విద్యార్థులకు పురుగుల అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని, అవి తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురై కొంత మంది విద్యార్థులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గురుకుల, వసతి గృహాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ నాయకులు రామకృష్ణ, ఒడ్డుపల్లి సందీప్, నెమ్మాది శ్రీనివాస్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, కౌన్సిలర్ సాయి, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్, మాజీ మండలాధ్యక్షుడు పంగ శ్రీను, నాయకులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట పీడీఎస్ఎఫ్ ధర్నా

సూర్యాపేటటౌన్ : గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ పీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏసీ రాంబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, ప్రియ, రవి, శ్రవణ్, యగ్నేశ్, జి.బన్నీ, ప్రేమ్‌కుమార్, అరుణ్ ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్ఎఫ్ నాయకులు

జిల్లాలో కేంద్ర విపత్తు నిర్వహణ బృందం పర్యటన

- పలు మండలాల్లో పంట నష్టం అంచనా

మఠంపల్లి : చౌటపల్లి ఊర చెరువును పరిశీలిస్తున్న కేంద్ర విపత్తు నిర్వహణ బృందం, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మఠంపల్లి : ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మండలంలోని చౌటపల్లి ఊర చెరువు, మండల కేంద్రంలోని మామిడి చెరువును కేంద్ర విపత్తు బృందం, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. పవన్ స్వరూప్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్స్ శివ చిదంబరం, సీనియర్ సైంటిస్ట్ చీఫ్ కనుగో, చీఫ్ సైంటిస్ట్‌లు అజయ్ చౌరస్య, కే.విజయ్‌కుమార్, ఇరిగేషన్ ఈఎంసీ షేక్ ఇమామ్, ఆర్డీఓ శ్రీనివాసులు, తాసీల్దార్ మంగా రాథోడ్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్/హుజూర్‌నగర్ రూరల్ : పట్టణంలోని దద్దనాల చెరవు, బూరుగడ్డలోని నల్ల చెరువును కేంద్ర విపత్తు నిర్వహణ బృందం పరిశీలించింది. నల్లచెరువు కట్ట తెగడంతో 1,570 ఎకరాల పంట నష్టం కలిగిందని కలెక్టర్ వారికి వివరించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండల పరిధిలోని తొగర్రాయి, కూచిపూడి గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటించింది. దెబ్బతిన్న రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ లైన్లను పరిశీలించారు.

చిలుకూరు : మండలంలోని నారాయణపురం చెరువు కట్ట తెగడంలో దెబ్బతిన్న పొలాలను, చెరువు మరమ్మతు పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు.

నష్టం అంచనాలో తేడాలు ఉండొద్దు

సూర్యాపేట : జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల జరిగిన నష్టం, వాటి అంచనాలో ఎలాంటి తేడాలు లేకుండా జాగ్రత్తగా చూడాలని కేంద్ర బృందం సభ్యులు అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెలలో జిల్లాలో భారీ వర్షాల వల్ల జరగిన నష్టాన్ని అంచనా వేయడానికి జిల్లాలో కేంద్ర బృందం సభ్యులు బుధవారం పర్యటించి సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 8 బృందాలు పర్యటించినట్లు తెలిపారు. ఒక్కొక్క బృందంలో టీమ్ లీడర్‌తో కలిపి 16 మంది సభ్యులున్నారన్నారు. 12 శాఖలకు చెందిన నిపుణులు ఈ పర్యటనలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, బృందం సభ్యులు పవన్ స్వరూప్, శివ చిదంబరం, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మోహన్, అజయ్ చౌరస్య, విజయ్‌కుమార్, షేక్ ఇమామ్, సుభాని, అర్చన, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోని కేజీబీవీని కేంద్రం విపత్తుల బృందం సభ్యులు ప్రసన్న, నిస్సీ జాన్, మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి, డీఈఓ అశోక్, ఎంఈఓ బాలూనాయక్ సందర్శించారు. వారి వెంట ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, ఎస్ఓ నాగరాణి, హెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

భూ ప్రకంపనలు

చింతలపాలెం/ మేళ్లచెర్వు, డిసెంబర్ 4 : ఉమ్మడి మండలంలో బుధవారం ఉదయం 7.28నిమిషాలకు సుమారు 15 సెకండ్ల పాటు భూమి కంపించిందని స్థానికులు తెలిపారు. దీంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి, ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. చాలా కాలం తరువాత భూ ప్రకంపనలు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

నాగారం /నూతనకల్/అర్వపల్లి : నాగారం మండలంలోని నాగారంబంగ్లా గ్రామంలో భూమి స్వల్పంగా కంపించింది. అదే విధంగా నూతనకల్ మండల పరిధిలో భూమి కంపించగా సామగ్రి కింద పడ్డాయని జనం చెబుతున్నారు. అర్వపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దాదాపు 2 నుంచి 3 సెకండ్ల పాటు భూమి కంపించింది. కుర్చీలు, సోఫాల్లో కూర్చున్న మనుషులకు కళ్లు తిరిగినట్లు, తలుపులను బయటి నుంచి ఎవరో కొట్టినట్లు కదిలికలు వచ్చాయని స్థానికులు తెలిపారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

పాలకవీడు, డిసెంబర్ 4 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నరేశ్‌ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సస్పెండ్ చేసినట్లు బుధవారం స్టేషన్ అధికారులు తెలిపారు. కోదాడ పట్టణంలో నివాసం ఉంటున్న నరేశ్.. అనంతగిరి స్టేషన్‌లో రైటర్‌గా పనిచేస్తున్న వీరబాబుతో వ్యక్తిగత గొడవ నిమిత్తం ఇటీవల అతడిపై దాడి చేశాడు. ఈ విషయంలో కోదాడ పోలీస్ స్టేషన్‌లో నరేశ్‌పై కేసు నమోదైంది. క్రమశిక్షణ రాహిత్య చర్యల్లో భాగంగా విచారణ జరిపి నరేశ్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం : సీఐటీయూ

గరిడేపల్లి, డిసెంబర్ 4 : పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని మేదరమెట్ల సీతారామయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో వర్క్ షాపు ఉంటుందన్నారు. షేక్ యాకూబ్, రణపంగి కృష్ణ తదితరులున్నారు.

చోరీ కేసులో ఏడుగురు అరెస్ట్

చిలుకూరు, డిసెంబర్ 4 : బంగారం చోరీ కేసులో ఏడుగురు నిందితులను స్థానిక కవిత జూనియర్ కళాశాల సమీపంలో బుధవారం మండల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ సురబి రాంబాబు తెలిపిన వివరాలు.. అక్టోబర్ 10వ తేదీన రాత్రి నల్లగొండ నుంచి చిలుకూరు మండలం జానకినగర్‌కు బస్సులో దీపావళి పండుగకు భర్నావత్ వసంత.. భర్త, విరేష్ పిల్లలతో కలిసి వస్తుంది. బస్సు సీతారాం వద్దకు వచ్చిన తర్వాత ఆమె బ్యాగులో నుంచి 5 తులాల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం వెతుకుండగా బుధవారం వాహనాలు తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ నుంచి వస్తున్న బస్సును ఆపి తనిఖీ చేశారు. అందులో అనుమానాస్పదంగా ఉన్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన తమ్మిశెట్టి వాణి, గిడ్డన్న, వేముల జ్యోతి, వేముల బాల వెంకటస్వామి, వెల్ల చిన్నా, వీరగండ్ల సరోజనమ్మతో పాటు 16 ఏండ్ల బాలుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లుగా పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నేరేడుచర్ల, డిసెంబర్ 4 : మండలంలోని ముసిఒడ్డు తండా నుంచి రామకృష్ణ తండా వరకు రోడ్డు నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ నుంచి మంజూరైన రూ. 3కోట్ల నిధులతో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం వెంకట్‌రెడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : లక్ష్మీనారాయణ

నాగారం : సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఐలయ్య

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 4 : ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి తల్లిదండ్రులు, నిరక్షరాస్యులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో ఎస్ఐ ఐలయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, ప్రజలు హాజరయ్యారు.

టీఆర్‌వీఎస్ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్

రాజశేఖర్‌కు నియామకపత్రం అందిస్తున్న షేక్ నయీమ్

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 4 : తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా అధ్యక్షుడిగా కంచు కొమ్ముల వెంకట్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ బుధవారం నియామకపత్రం అందించారు. వికలాంగుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ టీఆర్‌వీఎస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పీవైఎల్, పీఓడబ్ల్యూ నాయకులు

బెల్టుషాపులను రద్దు చేయాలని ధర్నా

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 4 : బెల్టుషాపులను రద్దు చేసి, డ్రగ్స్‌ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సక్క ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎక్సైజ్ ఎస్ఐకి వినతిపత్రం అందించారు. గ్రామాల్లో బెల్టుషాపులను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గంజాయి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామలింగమ్మ, కావయ్య, సైదమ్మ, మంగమ్మ, జయసుధ, సామ ఉపేంద్ర, వీరబోయిన లింగయ్య, దండి ప్రవీణ్, పెద్దింటి అశోక్‌రెడ్డి, పిడమర్తి భరత్ ఉన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు పోటు ప్రసాద్ : సీపీఐ

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్ఎఫ్ నాయకులు

గరిడేపల్లి, డిసెంబర్ 4 : పోటు ప్రసాద్ ఆదర్శ కమ్యూనిస్టు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గానుగబండ గ్రామంలో బుధవారం జరిగిన పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, దూళిపాళ ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్ తదితరులున్నారు.

కళ ఒక ఆయుధం : సీపీఐ

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 4 : ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో బుధవారం జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా జరగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో కళాకారుల పాత్ర ఎంతో మహోన్నతమైందన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ధనుంజయనాయుడు, వెంకటేశ్వర్లు, గోపనబోయిన వెంకటేశ్వర్లు, జంపాల మల్లయ్య, బి.జగన్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి : వెంకటేశ్

నాగారం, డిసెంబర్ 4 : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు పేరాల వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాల్వ ఆయకట్టు రైతులు 90శాతం ఎస్సారెస్పీ కాల్వ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైతులకు సకాలంలో ఎస్సారెస్పీ నీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోయిన సీజన్‌లో సమయానికి నీళ్లు అందక రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ప్రభుత్వం కండ్లు తెరిచి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

గరిడేపల్లి, డిసెంబర్ 4 : మండలంలోని గుండాలమెట్ట, రాయిని గూడెం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం పరిశుభ్రమైన, రుచికర భోజనం అందించాలని సూచించారు. నాస్ పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాష, వెంకటేశ్వర్లు, ఆర్.సురేందర్, ఫీల్డ్ ఇన్విస్టిగేటర్స్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు హైమావతి, రవినాయక్, పద్మ, సీఆర్పీలు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్ తదితరులున్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి : ఎంఈఓ సలీం షరీఫ్

విద్యార్థి లాషసిరిని అభినందిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, డిసెంబర్ 5 : విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని మండల విద్యాధికారి ఎండి. సలీంషరీఫ్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆత్కూరి లాషసిరి ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక కాగా బుధవారం ఎంఈఓ ఆమెను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆర్. ధనమూర్తి, పీడీ పార్వతి పాల్గొన్నారు.

బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ అంతిరెడ్డి

చింతలపాలెం, డిసెంబర్ 4 : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో బేస్ బాల్ జిల్లా బాల బాలికల జట్ల ఎంపికలను బుధవారం అసోసియేషన్ కార్యదర్శి ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఐ అంతిరెడ్డి హాజరై ఎంపిక పోటీలను ప్రారంభించారు. మొత్తం 60 మంది క్రీడాకారులు హాజరు కాగా పురుషుల జట్టుకు 18 మంది, స్త్రీల జట్టుకు 18 మందిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 7,8, 9 తేదీల్లో జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు స్త్రీలు, 13,14, 15 తేదీల్లో మహబూబాబాద్‌లోని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో జరిగే పోటీలకు పురుషులు హాజరు కానున్నారు.

చిన్నారులకు బీఆర్ఎస్ నాయకుల ఆశీర్వాదం



కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, డిసెంబర్ 4 : మండల పరిధిలోని పొనుగోడు ఎంబీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ సైదులు కుమారుడు, కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో మండల నాయకులు పాలొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి, రాపోలు నవీన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది : ఐద్వా

మాట్లాడుతున్న వెంకటచంద్ర

హుజూర్‌నగర్, డిసెంబర్ 4 : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వెంకట చంద్ర అన్నారు. పట్టణంలోని ప్రియదర్శిని కళాశాలలో 14వ వార్డు కౌన్సిలర్ త్రివేణి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రకాలుగా వివక్షకు గురువుతున్నారని మండి పడ్డారు. మహిళా చట్టాలను మరింత కఠినతరం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఝాన్సీ, ప్రియాంక, శిరిష, శైలజ, సావిత్రి, సైదమ్మ పాల్గొన్నారు.

పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని ఆందోళన

పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న స్థానికులు

హుజూర్‌నగర, డిసెంబర్ 4 : పట్టణ పరిధిలోని మాధవరాయిని గూడెం సమీపంలో గల శంకర్ సాయి లైన్ ఇండస్ట్రీస్ పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని స్థానికులు పరిశ్రమ ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ నుంచి వచ్చే బూడిద, దుమ్ము వల్ల ఇండ్లలో ఉండలేక పోతున్నామని, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రఫి, భాగ్యమ్మ, ప్రసాదరావు, నాగేశ్వర్‌రావు, అరుణ, కీర్తన, లక్ష్మి, శ్రీనివాస, ఉమ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 4 : పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదంలో బుధవారం ఓ మహిళ మృతి చెందినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జింకల లింగమ్మ (53), భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో బుధవారం శ్రీనివాసపురం నుంచి హుజూర్ నగర్‌కు కూలీ పని కోసం అదే గ్రామానికి చెందిన పారుపల్లి రమేశ్ బైక్‌పై వస్తున్నది. రమేశ్ బైక్‌ను వేగంగా నడుపడంతో వాహనంపై నుంచి కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి చిన్న కుమారై తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు